www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

చాళుక్య ద్వారము
తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య బట్టు గంగారావు
కుల సచివులు

సంపాదకులు
డా. తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 1 | సంచిక : 6 | 09-11-2020 | పుటలు : 4


## అకడమిక్ క్యాలెండర్ విడుదల

Academic Calendar: 2020-21

| Semester | Details | UG | PG | | | B.Tech/ BPharm | | | BEd/ BPEd/ DPEd | UG/ PG Law (2/3/4/ 5yrs) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 2nd/ 3rd yr | 2nd yr Arts – MBA/MEd/ MPEd | 2nd yr Science/ MCA | MCA 3rd yr | 2nd yr | 3rd yr | 4th yr | 2nd yr | |
| ODD | Commencement of classes | 20.11.2020 | 05.11.2020 | 16.11.2020 | 20.11.2020 | 24.11.2020 | 16.11.2020 | 05.11.2020 | 24.11.2020 | 30.11.2020 |
| | 1st Mid | 28.12.2020 | 10.12.2020 | 22.12.2020 | 28.12.2020 | 02.01.2021 | 22.12.2020 | 10.12.2020 | 02.01.2021 | 05.01.2021 |
| | 2nd Mid | 04.02.2021 | 20.01.2021 | 12.02.2021 | 04.02.2021 | 09.02.2021 | 12.02.2021 | 20.01.2021 | 09.02.2021 | 16.02.2021 |
| | Odd-Exam | 13.03.2021 | 25.02.2021 | 06.03.2021 | 13.03.2021 | 17.03.2021 | 06.03.2021 | 25.02.2021 | 17.03.2021 | 25.03.2021 |
| EVEN | Commencement of classes | 25.03.2021 | 09.03.2021 | 18.03.2021 | 25.03.2021 | 29.03.2021 | 18.03.2021 | 09.03.2021 | 29.03.2021 | 03.04.2021 |
| | 1st Mid | 05.05.2021 | 22.04.2021 | 27.04.2021 | 05.05.2021 | 07.05.2021 | 27.04.2021 | 22.04.2021 | 07.05.2021 | 28.05.2021 |
| | 2nd Mid | 25.06.2021 | 11.06.2021 | 17.06.2021 | 25.06.2021 | 01.07.2021 | 17.06.2021 | 11.06.2021 | 01.07.2021 | 05.07.2021 |
| | Even-Exam | 02.08.2021 | 16.07.2021 | 26.07.2021 | 02.08.2021 | 06.08.2021 | 26.07.2021 | 16.07.2021 | 06.08.2021 | 13.08.2021 |

Summer vacation: 10.05.21 to 22.05.21


1. As per the vide GO RT No. 153 dated 30.10.20 issued by Govt of AP regarding guidelines for the commencement of Academic year 2020-21, all the colleges have to ensure that it is prepared in all respects to carry out the academic activities and also follow necessary advisories/guidelines/directions issued by the Central/State Government, Ministry of Education (MoE) or UGC from time to time to prevent the spread of COVID-19.
2. Regarding the date(s) of the festivals be followed as per the announcements made by the Govt of AP.



నన్నయ అకడమి క్యాలెండర్ 2020-21, యూనివర్సిటీ అకడమిక్ కమిటీ మీటింగ్

**మీడియా సెల్, 07.11.20:** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూజీ, పీజీ, ప్రొఫిషనల్ కోర్సులకు సంబంధించిన అకడమిక్ క్యాలెండర్ 2020-21 విడుదల అయింది. విశ్వవిద్యాలయంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదేశాలను అనుసరించి శనివారం అకడమిక్ క్యాలెండర్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. డీన్ అకడమిక్ ఎఫైర్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు కన్వీనర్ గా వ్యవహరించిన ఈ సమావేశానికి 20 మంది సభ్యులు ప్రత్యేక్షంగాను ఆరుగురు సభ్యులు ఆన్ లైన్ ద్వారా హాజరయ్యారు. 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించిన తరగతుల నిర్వహణ, పరీక్షలు, సెలవులు తదితర అంశాలపై దీనిలో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 1/3 వంతు తరగతులు నిర్వహించాలని అన్నారు. ప్రత్యక్షంగా తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులను నిర్వహించాలని చెప్పారు. కోవిడ్ 19 నేపధ్యంలో ఆయా కళాశాలలు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యాసంవత్సరాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రయత్నించాలని అన్నారు. విద్యార్థుల హాజరును నమోదు చేయాలని, ప్రభుత్వం సూచించిన సెలవులను మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి సెలవులు 10.05.21 నుండి 22.05.21 వరకు ఉంటాయని వెల్లడించారు. అకడమిక్ క్యాలెండర్ కమిటి సమావేశంలో వచ్చిన తీర్మానాలను, నిర్ణయాలను వీసీ ఆమోదం తెలియజేసి క్యాలెండర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ క్యాలెండర్ కమిటి కన్వీనర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, సభ్యులు ఆచార్య కె.శ్రీరమేష్, డా.రమణేశ్వరి, డా.కె.సుబ్బారావు, డా.ఎ.మట్టారెడ్డి, డా.డి.జ్యోతిర్మయి, డా.ఎం.గోపాలకృష్ణ, ఎస్.లింగారెడ్డి కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## వీసీని కలిసిన ఆడిటర్



రామదాస్ ను అభినందిస్తున్న వీసీ జగన్నాథరావు

**మీడియా సెల్, 06.11.20:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును ప్రముఖ ఆడిటర్ డి.ఎస్.వి.బి.రామదాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ప్రముఖ ఆడిటర్ డి.ఎస్.వి.బి.రామదాస్, పూర్ణచంద్రరావులు ఆడిట్ నిర్వహించారు. పుస్తకాల కొనుగోలు, మౌలిక సదుపాయాలు, దాతలు అందించిన పుస్తకాల సంఖ్య మరియు ఆర్థిక విషయాలకు సంబంధించిన అంశాలను వారు పరిశీలించారు. అనంతరం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆడిట్ పూర్తి చేసి త్వరలోనే రిపోర్టును అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా వీసీ వారిని శలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసారు. ఎప్పటికప్పుడు ఆడిటింగ్ నిర్వహించి పారదర్శకమైన పరిపాలన అందించేందుకు ప్రయత్నిస్తున్నామని వీసీ తెలియజేసారు. దీనిలో లైబ్రరీ ఎఫైర్స్ కోఆర్డినేటర్ డా.కె.రమణేశ్వరి, గౌతమ్ పాల్గొన్నారు.

## యూజీసీ ప్రోగ్రామ్స్ ప్రారంభం

### తొలిసారిగా నన్నయకు స్థానం... కోర్సుల దరఖాస్తులకు ఆహ్వానం

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



యూజీసీ ప్రోగ్రామ్స్ బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ జగన్నాథరావు

**మీడియా సెల్, 06.11.20:** యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నుండి తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్(ఎన్.ఎస్.క్యు.ఎఫ్)లో **9 ప్రోగ్రామ్‌లు** ప్రారంభించుకొనేందుకు అవకాశం లభించిందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. దీనిపై వీసీ మాట్లాడుతూ 2020-21 విద్యాసంవత్సరంలో దేశ వ్యాప్తంగా నైపుణ్యాభివద్ధిని పెంచేందుకు యూజీసీ విడుదల చేసిన కోర్సులు, నిధులలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి తొలిసారిగా స్థానం దక్కడం హర్షనీయమని అన్నారు. దీనిలో ఒక పిహెచ్.డి ప్రోగ్రామ్, మూడు పీజీ డిప్లమా ప్రోగ్రామ్స్, ఐదు సర్టిఫికెట్ ప్రోగ్రామ్ లకు సంబంధించిన తొమ్మిది కోర్సులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రోగ్రామ్ రకాలు కోర్సుల వివరాలను వీసీ వెల్లడించారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ www.aknu.edu.in లేదా 7093008477 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూజీసీ-ఎన్.ఎస్.క్యు.ఎఫ్ నోడల్ ఆఫీసర్ డా.పి.విజయనిర్మల, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి, ఈసీ మెంబర్లు ఆచార్య కొట్టి శ్రీరమేష్, డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, డా.టి.పద్మావతి పాల్గొన్నారు.

Director of DOA, is inviting applications for admissions into the following courses under UGC-National Skills and Qualification Framework Program.

List of Courses

| S. No | Name Of the Course | Duration of the course | Eligibility Criteria | Sanctioned Intake |
|---|---|---|---|---|
| 1 | Ph.D. Program in Chemical and Petrochemicals/Research Degree in Industrial Chemistry | 3Years | M.Sc./MTech First class in the relevant field with a minimum industrial/scientific experience of five years . The candidature of the applicant will be evaluated by the expert committee | 3 |
| 2 | PG Diploma in Hydrocarbons/Mud logging (Part Time) | 1Year | M.Sc. Geology/Geophysics; B .Tech Petroleum Engineering / Technology | 15 |
| 3 | PG Diploma in Pharma Industry Techniques (Part Time) | 1Year | Any Degree with Chemistry as a subject; B. Pharmacy/M. Pharmacy | 8 |
| 4 | PG Diploma in Organic synthesis and Analytical Techniques (Part Time) | 1Year | Any Degree with Chemistry as a subject. | 8 |
| 5 | Certificate Course in Aqua Culture Feed Preparation, Analysis and Management (Part Time) | 6 Months | Any Life Sciences Degree with Aquaculture and /or Fisheries | 12 |
| 6 | Certificate Course in Fundamentals and Applications of Internet of Things | 6 Months | (10+2) | 20 |
| 7 | Certificate Course in English Language Skills (Part Time) | 6 Months | (10+2) | 30 |
| 8 | Certificate Course in Counseling Skills | 6 Months | (10+2) | 30 |
| 9 | Certificate Course in Mushroom Cultivation | 6 Months | (10+2) | 30 |

Important Dates for the UGC-NSQF programs


| Date | EVENTS |
|---|---|
| 23rd Nov,2020 | Last date for application submission |
| 24th & 25th | Counseling of the applicants |
| 26th | Reporting of the students |

Candidates should sent filled in applications along with a Demand Draft Rs.500/- (Five hundred rupees only) drawn in favor of Registrar, Adi Kavi Nannaya University, Rajamahendravaram.
Applications can be sent through post on or before 23rd Nov-2020 ,

గొప్పవైన తన నక్షత్రాల కన్నా,
మానవుడు వెలిగించిన దీపాలనే భగవంతుడు ప్రేమిస్తాడు.
-రవీంద్రనాథ్ ఠాగూర్

**తమసోమాజ్యోతిర్గమయ**

అందరికీ దీపావళి శుభాకాంక్షలు!!
-నన్నయవాణి



## సంపాదకీయం



# దీపోత్సవం

ఒక తండ్రి తన ముగ్గురు కుమారులకు కొంత ధనమిచ్చి, తక్కువ ఖర్చుతో ఈ గదిని నింపిన వారికి నా ఆస్తినిస్తానంటాడు. ఒకడు చౌకగా ఉండే గడ్డితో, మరొకడు దూదితో నింపాడు. మూడవవాడు చిన్నదీపం వెలిగించి గదిని వెలుగుతో నింపాడు. ఆస్తిని పొందాడు. ఇది చాలా భాషల్లో కనిపిస్తున్న చిన్న జానపద కథ.

జ్ఞానానికి మరో పేరు వెలుగు. చీకట్లో వెలిగే దీపాలు వేరు. మదిలో వెలిగే దీపాలు వేరు. చాలా గొప్ప ఆలోచనలు, ఆచరణలు మేధస్సులో వెలిగే దీపాలు. దీపం జ్ఞానానికి సంకేతం !

'దీపాదుత్పన్న దీపమివ' ఒక దీపంలోంచి అనేక దీపాలు పుడుతున్నాయి. " దీపం వెలుగుతుంటేనే తప్ప అనేక దీపాల్ని వెలిగించలేదు. తాను నిరంతరం నేర్చుకుంటేనే తప్ప గొప్పగా బోధించలేడు – అంటారు ఉపాధ్యాయుని గురించి చెబుతూ ఠాగోర్ గురుదేవులు.

దీపం అంటే కాంతి. గోరంత దీపం కొండంత వెలుగు అన్నారు. దీపావళి అంటే – దీపాల సమూహం. తిమిరంతో సమరం. దీపం మనకు గొప్ప సందేశాన్నిస్తుంది. అవకాశాన్ని అందిపుచ్చుకుని పైకి ఎదుగుతూ కాంతినిస్తుంది. కొన్నిసార్లు పక్కకి విస్తరిస్తుంది. మరికొన్నిసార్లు నిశ్చలంగా సాధకుల ఏకాగ్రతలా నిలచి వెలుగుతుంది. క్రింద ఉన్న నీడను చూడక పైకి నిలచి వెలుగుతుంది. దీపం లక్షణాన్ని వర్ణించిన సంస్కృత కవిని 'దీపశిఖా కాళిదాసు' అన్నారు. గొప్ప శాస్త్రవేత్తని, మేధావిని, సజ్జనుణ్ణి తలక్రిందులు చేద్దామన్నా – వాళ్ళు అగ్నిశిఖలా నిలబడి వెలుగుతారు.

రాజమండ్రి కవి చిలకమర్తి లక్ష్మీ నరసింహారావు గారు ప్రసన్న యాదవం అనే నాటకంలో "ముదితల్ నేర్వగరాని విద్యకలదే ముద్దార నేర్పింపగన్" అన్నారు. ముదితలు అంటే మహిళలు. సత్యభామ యుద్ధవిద్యలన్నీ నేర్చుకుంది. శ్రీకృష్ణుడు నరకాసుర వధను సత్యభామ చేతుల మీదుగా నడిపించాడు. లోకాల చీకట్లు పటాపంచలై ప్రజలు దీపోత్సవం జరుపుకున్నారు. దుష్ట సంహార చిహ్నామైంది దీపావళి ! అక్షరం, దీపం ఈ రెండూ తరగకుండా పంచిన కొద్దీ పెరుగుతుంటాయి. చీకటిని తిడుతూ కూర్చునేకంటే చిన్న దీపాన్ని వెలిగించమంటాడు ఖలీల్ జిబ్రాన్ అనే కవి. ఒక దీపం అనేక దీపాల్ని వెలిగించినట్లుగా అక్షరాన్ని పంచేకొద్దీ పదును దేరుతుంది.

'సర్వత్ర విద్యయా వర్ధతే ప్రజా' అనేది విశ్వవిద్యాలయ సందేశం.
అక్షర దీపాల్ని వెలిగిస్తూ సర్వత్రా కాంతిమయం చేద్దాం !

# గూడెం క్యాంపస్ ను పరిశీలించిన వీసీ



**మీడియా సెల్, 04.11.20:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ తో పాటు అనుబంధ కళాశాలల్లో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. తాడేపల్లిగూడెంలోని వాసవి కళాశాల, జిబిఆర్ కళాశాలలోని పరీక్షల నిర్వహణను వీసీ పరిశీలించారు. గూడెం నన్నయ క్యాంపస్ లోని వసతులను, వనరులను పరిశీలించిన అనంతరం అధ్యాపకులతో, విద్యార్థులతో మమేకమయ్యారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో కోవిడ్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలియజేశారు. క్యాంపస్ లోని ప్రస్తుతం ఎంబీఏ, ఫార్మా, కెమిస్ట్రీ కోర్సులు సజా వుగా సాగుతున్నాయని అన్నారు. నూతన అడ్మిషన్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కాబోతోం దని చెప్పారు. తాడేపల్లిగూడెం క్యాంపస్ ను బలోపేతం చేసేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రత్యేక అధికారి మరియు రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఆయా విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# వీసీకి కేరళ సమాజం అభినందనలు

### కేరళ విద్యార్థులకు ఆన్ లైన్ పరీక్షల నిర్వహణపై హర్షం



**మీడియా సెల్, 05.11.20:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కేరళ సమాజం ప్రతినిధులు అభినందనలు తెలియజేసారు. నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన ఆదిత్య కళాశాలలో బిఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ చదువుతున్న 91 మంది విద్యార్థులు కోవిడ్ సమయంలో తమ సొంత ప్రాంతమైన కేరళ రాష్ట్రానికి వెళ్ళిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో యూజీసీ ఉత్తర్వులతో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని కళాశాలలకు డిగ్రీ పరీక్షలు నిర్వహించారు. కోవిడ్, లాక్ డౌన్ ల కారణంగా కేరళ రాష్ట్రం నుండి 91 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి పరీక్షలు వ్రాసేందుకు సాధ్యం కాలేదు. దీనిపై స్పందించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సహృదయంతో కేరళ రాష్ట్రంలోని విద్యార్థులకు ఆన్ లైన్ విధానం ద్వారా ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసారు. వీసీ ఆదేశాల మేరకు అక్టోబర్ 13 నుండి 17 తేదిలలో 91 మంది విద్యార్థులకు ఆన్ లైన్ పరీక్షలు నిర్వహించి రెండు రోజుల్లో ఫలితాలను కూడా వెల్లడించారు. దీనిపై కేరళ సమాజం సెక్రటరీ సిహెచ్.జాన్సన్ విశ్వవిద్యాలయంలో వీసీని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేసారు. తమ విద్యార్థుల సమస్యపై స్పందించి సహృదయంతో ప్రత్యేక ఆన్ లైన్ పరీక్షలు నిర్వహించినందుకు కేరళ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అభినందనలు తెలిపారు.

# మూల్యాంకన కేంద్రం పరిశీలన



**మీడియా సెల్, 07.11.20:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ మూల్యాంకన కేంద్రాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు శనివారం పరిశీలించారు. కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిధిలో బిఈడీ, బిపిఈడీ, డిపిఈడీ పరీక్షల మూల్యంకనం ఈ నెల 6వ తేది నుండి 8వ తేది వరకు జరుగుతుంది. 32 మంది అధ్యాపకులు 7800 పేపర్లను మూల్యాంకనం చేస్తున్నారు. వీటిని పరిశీలించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ కోవిడ్ నేపధ్యంలో మూల్యాంకనంలో పాల్గొన్న అధ్యాకులంతా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సమర్థవంతంగా మూల్యాంకన ప్రక్రియను నిర్వహించి త్వరలో ఫలితాలను అందించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.

ఏ పండుగ అయినా పర్యావరణ హితంగా ఉంటేనే ప్రకృతికీ – సమాజానికి మంచిది






**నూతన విద్యా సంవత్సరం ప్రారంభం.. నన్నయలో విద్యార్థుల సందడి**




# గవర్నమెంట్ జాబ్ ?



హాయ్!! సంతోషి ఏం చేస్తున్నావ్ ? ప్రిపేర్ అవుతున్నాను డీఎస్సీకి. అవునా ! ఐతే జాబ్ ఏమి చేయకుండా ఖాళీగా వున్నావన్నమాట. ఓపెన్ కేటగిరిలో అమ్మాయివైన నీకు ఈజీగా వస్తుందా గవర్నమెంట్ జాబ్? నా మాట విని ఏదైనా ప్రైవేట్ జాబ్ చూసుకో...

...ఇలాంటి మాటలు చాలా మంది దగ్గర విన్నాను. **ఆకాశంలో సగం మీదే అని అమ్మాయిలతో అంటారు కానీ** అది పూర్తిగా నిజం కాదు. నిజజీవితంలో కష్టాలు కన్నీళ్లు అవమానాలు ఇలా చాలా వుంటాయి. ముళ్ళ మధ్య ఉంటూ కూడా గులాబీ విచ్చుకుని సుగంధాన్ని ఇచ్చినట్లు మనం కూడా కష్టాలను దాటి సంకల్ప బలంతో లక్ష్యాన్ని సాధించాలి.

నేను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ శిక్షణలో ఉన్నప్పుడు మా ఉపాధ్యాయ సిబ్బంది చాలా చక్కగా బోధించారు.అంతా కష్టంగా భావించే సైకాలజీ ను నిత్య జీవిత ఉదాహరణలతో సులభంగా అర్థం అయ్యేలా దొర సార్ చెప్పేవారు. ఫిజిక్స్,మాథ్స్ బోధన విషయాలను సవివరంగా గుర్తుండేలా గోపాలకష్ణ సార్, సాంబ శివరావుసార్ చెప్పేవారు. ఎం.ఎస్సీ లో జగన్ సార్, దీప్తి మేడం,రామకష్ణ సార్, మురళి సార్ , పద్మారావు సార్,సాగర్ సార్, ప్రసాద్ సార్ కష్టమైన అంశాలను సైతం అర్థం అయ్యేలా చెప్పేవారు. విపరీతమైన పోటీ ప్రపంచంలో నువ్వు ముందు వుండాలంటే కష్టపడాలి. దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదు. కానీ ఒక గోల్ పెట్టుకుని అది సాధించాలి అంటే బలమైన వ్యక్తిత్వం, నిరంతర సాధన వుండాలి.
యూనివర్సిటీ స్థాయిలో జరిగే సహ పాఠ్య కార్యక్రమాలు, పాఠ్యేతర కార్యక్రమాలు, స్ఫూర్తిని కలిగించే వ్యక్తులు, సెమినార్లు మనల్ని ఉత్సాహంగా వుంచుతాయి. వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీల్లో గెలిచిన నాకు వచ్చినవి అభినందనలు, అవార్డులే కాదు అంతులేని ఆత్మ విశ్వాసం, ధైర్యం కూడా.

యూనివర్సిటీలో వుండగానే ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరంగా చేయడం, టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ లో 111 మార్కు రావటం కోసం ఒకవైపు, ఎం.ఎస్సీ పాఠాలు ఒకవైపు చదవడం కష్టంగా వున్న సరే మా లెక్చరర్లు ప్రోత్సహించేవారు. చిన్నప్పటి నుంచి ఉపాధ్యాయ వృత్తి పై చాలా ఇష్టం వుండేది. ఆ ఇష్టం గమ్యం గా మారితే సరిపోదు, ఉపాధ్యాయిని గా ఉద్యోగం సంపాదించటం కోసం ఏమి చదవాలి, ఎలా చదవాలి, పాత ప్రశ్న పత్రాల విశ్లేషణ మరియు సాధన కూడా వుండాలి అన్న సీనియర్స్ సలహాను పాటించాను.

మా అమ్మ ఉదయ భాస్కరి, నాన్న నాగేశ్వరరావు గారు రెక్కలు ముక్కలు చేసుకుని చదివించారు. అన్నయ్య శివ కుమార్ తన వంతు సాయం అందించారు. అమ్మ పడే కష్టం మాన్పించాలి అనుకున్నాను.

## స్ఫూర్తి


జియోలాజి విభాగానికి చెందిన పీటర్ సార్ నా అనారోగ్యంలో ఆర్థిక సాయం అందించారు. ఆశ్రయ ట్రస్ట్ ఉపకార వేతనం అందించి సహకరించారు. చిన్నప్పటి నుంచి చదువుల్లో ఫస్ట్ రావడమే కాకుండా విషయాన్ని ఆకళింపు చేసుకుని చదవడం జరిగింది. ఫలితంగా యూనివర్సిటీ లోనే ఉపాధ్యాయ విద్య (బి.ఎడ్ 2014-15), విశ్లేషణ రసాయన శాస్త్రం (అనలిటికల్ కెమిస్ట్రీ 2016-2018) చదివిన నేను **ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ వారి బాలయోగి గురుకులంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయినిగా ఉద్యోగం సంపాదించటం జరిగింది.**

**చివరిగా ఒక్క మాట...**
మనలో విజయంపై కాంక్ష వుండాలే కానీ ప్రస్తుతం వున్న కన్నీళ్లు, కష్టాలు ఏమి చేయలేవు. ఎవరు ఎన్ని హేళన లు చేసిన, సాధన,పట్టుదల ఉంటే విజయం మనదే.
నా గమ్య సాధనలో ఎదురైన చేదు అనుభవాలు, అవమానాలు ఇచ్చిన కన్నీళ్ల కంటి చివర్న నుండి బయటకి రాకుండా మొక్కవోని దీక్షతో ఒక బలమైన వ్యక్తిగా రూపొందడంలో ఆ దేవుని దయతో పాటు యూనివర్సిటీ పాత్ర కూడా చాలా వుంది.ఉపాధ్యాయ విద్య లో భాగంగా మనకున్న ఔన్నత్యం పెరుగుతుంది. యూనివర్సిటీలో ఉన్నతమైన గుర్తింపు కోసం పరితపించే విధంగా ఆరోగ్యకర పోటీ వుంటుంది.
ఏమో ఇది చదువుతున్న నీలో ఏ శాస్త్రవేత్త ఉన్నాడో, ఏ ఆర్థిక వేత్త దాగున్నాడో ఒక ఉన్నతమైన అధికారి, కవి ,గాయకుడు ఇలా ఎవరున్నారో నువ్వే వెతికి పట్టుకో. ఆత్మ విమర్శ చేసుకుంటూ శ్రమించు. విజయం సాధించు.

**పూర్వవిద్యార్థి, ఎన్.డీ.జి.సంతోషికుమారి,**
**ట్రైనెడ్ గ్రాడ్యుయేట్ టీచర్ (TGT)**
**ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ఏలేశ్వరం**



# పుస్తకం




పరుసవేది (The Alchemist), పాలో కొయిలో అనే రచయిత వ్రాసిన ఒక దష్టాంత నవల. ఇది మొదట 1988లో ముద్రితమైంది. "శాంటియాగో" అనే స్పానిష్ గొర్రెల కాపరి తన ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి సాగించిన ప్రయాణమే ఈ పుస్తకం. దీనిని ఒక modern classic గా అభివర్ణించారు. ది ఆల్కెమిస్ట్ నవల మొదట పోర్చుగీస్ భాషలో ప్రచురితమైంది. తరువాత 67 భాషల్లో అనువాదంగా వెలువడింది. అత్యధిక భాషలలోకి అనువదింపబడిన జీవించి ఉన్నఒక రచయిత యొక్క రచనగా గిన్నిస్ ప్రపంచ రికార్డుసాధించింది. 150 దేశాలలో ఈ పుస్తకం కోట్లాది కాపీలు అమ్ముడయ్యింది. ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడయిన పుస్తకాలలో ఇది ఒకటి.

ఒక్క మాటలో చెప్పాలంటే......ఏ ఒడిదొడుకులు లేకుండా సాగిపోతే అది జీవితం అవుతుందా..? ఏ ఒత్తిళ్ళు లేకుండా ప్రశాంతంగా ఉంటే అది జీవించడం అవుతుందా..? జీవితంతో పోరాడలేక అలసిపోయిన వాళ్ళు ఇదే జీవితం అనుకుంటారు. ఏ బాదరబందీ లేకుండా హాయిగా జీవించవచ్చు అనుకుంటారు. ఏటి ప్రవాహం ఆగిపోతే నీరు మురికిగా మారుతుంది. జీవన ప్రవాహం ఆగిపోతే మనసు మురికి అవుతుంది. ఇలాంటి గమనం వెనుక అసలు విషయాన్ని మన ముందు ఆవిష్కరించే పుస్తకమే పరుసవేది.

**కథ:** ఏమిటంటే.....శాంటియాగో అనే యువకుడు. ప్రశాంతంగా సాగే జీవితం అతడికి ఇష్టం లేదు. ప్రయాణాలంటే ఆసక్తి. గొర్రెల కాపరిగా కొత్త కొత్త ప్రదేశాలు చూడొచ్చని తండ్రి ద్వారాతెలుసుకుని, తండ్రి ఇచ్చిన మూడు బంగారు నాణేలతో గొర్రెలను కొని ప్రయాణాలుసాగిస్తుంటాడు. తన గొర్రెలకు పుస్తకాలు చదివి వినిపిస్తూ, తాను చూసినవింతలను వాటికి వర్ణించి చెబుతుంటాడు. అలా రెండేళ్లు గడిచిపోతుండగా అతన్నిఒక కల వెన్నాడుతుంది. స్పెయిన్ లో ఒక పాడుబడిన చర్చిలో గొర్రెలతో పాటునిద్రించిన ఆ యువకుడికి ఆ రాత్రి రెండోసారి అదే కల వచ్చింది. ఆ కల గురించి తెలుసుకోవడానికి బంజార ముదుసలిని, వృద్ధరాజును కలుస్తాడు. ఆకలకు అర్థం ఆఫ్రికాలోని పిరమిడ్ల వద్ద ఆ యువకునికి నిధి దొరుకుతుందనివారిద్దరు చెబుతారు. ఎన్నో శకునాల మధ్య, హృదయం మాట వింటూ, విశ్వాత్మ భాష నేర్చుకుని, ఆపదలెన్నిఎదురైనా ఒయాసిస్సుల్లో, ఎడారిలో ప్రయాణాలు చేసి ఈజిప్టులోని పిరమిడ్ల చెంతకుచేరుతాడు. అక్కడ నుంచి యువకుని జీవిత గమ్యం కనుక్కోవడం ప్రారంభం అవుతుంది. యువకునికి జీవిత గమ్యం చేరేలోగా మూడుసార్లు ఉన్నదంతా పోగొట్టుకుని, ప్రాణాలు పోగొట్టుకొనే పరిస్థితులు సంభవిస్తాయి. అయితే అదే సమయంలో ఆయువకుడికి మార్గ మధ్యంలో కలిసిన ఆంగ్లేయుడు, ఫాతిమా, పరుసవేది అతని జీవితగమ్యానికి తోడ్పడుతారు.

పుస్తకం విషయానికి వస్తే....ఇందులో అడుగడుగునా **విశ్వాత్మ** అనే మాట వినిపిస్తుంది. నిజానికి విశ్వాత్మ అనేది మనుషులందరి జీవితానికి సంబంధించిన ఓ భావనే అనిపిస్తుంది. మనిషి మనిషిగా జీవించాలంటే, అతనికి మరిన్ని సంపదలు అందాలంటే.... (ఇక్కడ సంపద అనే పదానికి ఎన్నో అన్వయాలు ఉన్నాయి) సాయం అవసరం. **ఒకరికొకరు సాయం చేసుకున్నప్పుడే మనిషి మనిషిగా బ్రతకడం సాధ్యమౌతుంది.** పరుసవేది కథంతా అలానే సాగుతుంది. నిజానికి పరుసవేది అంటే ఇనుమును బంగారంగా మార్చే విద్య. ఇది లోహాలకు కాకుండా మనిషికి అన్వయించుకునే కథ. సత్తు బంగారంగా మారడం వెనుక ఎన్ని అవస్థలు ఉంటాయో... **మనిషి మనీషి గా(బుద్ధిమంతునిగా) మారడం వెనుకా అన్నే అవస్థలు ఉంటాయి.** అన్ని రకాల రసాయనాలు ఒకే స్థాయిలో కలవాలి. ఎక్కువైనా తక్కువైనా కుదరదు. మనిషి జీవితం కూడా అంతే. నిధి కోసం అన్వేషణ వృత్తాంతం వెనుక మనిషిలో మనిషిని అన్వేషించే కథ ఇందులో మనకు కనపడుతుంది. చివరిగా... పేరుకు అనువాద పుస్తకమే అయినా... ప్రతి జాతికి పరుసవేది ఎన్నో విషయాలు నేర్పుతుంది. ఒక్క సారి చదవడం ప్రారంభిస్తే చివరిదాకా ఆపలేం. మళ్ళీ మళ్ళీ చదివినా విసుగు అనిపించదు. చదివే ప్రతిసారి ఏదో ఒక కొత్త విషయం కనుగొంటూనే ఉంటాం.

**మనకు తీరికదొరికినప్పుడే కొన్ని మంచి పుస్తకాలు చదివేయాలి**

**విభేదాలు లేని స్నేహితులు పుస్తకాలు !!**

## మంచి మాట

**అలసస్య కుతో విద్యా**
**అవిద్యస్య కుతో ధనం ।**
**అధనస్య కుతో మిత్రం**
**అమిత్రస్య కుతః సుఖం ॥**

సోమరికి విద్య పట్టుపడదు. విద్య లేనివానికి ధనం రాదు. ధనం లేనిచో మిత్రులుదొరకరు. మిత్రులు లేని వానికి సుఖం ఎక్కడిది. అనగా - జీవితంలో సర్వసుఖాలూ విద్యవలన కలుగుతాయనీ, అట్టి విద్య నిరంతర పరిశ్రమ వల్లనే సాధ్యమనీ భావం.

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## ప్రాంగణ కళాశాలల విశేషాలు

## కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాగణంలో నాలుగు కళాశాలలు ప్రధానమైనవి. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, విద్యా కళాశాల (ఉపాధ్యాయ శిక్షణ) ఈ సంచికలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని విభాగాల విశేషాలు.

విశ్వవిద్యాలయ ప్రారంభం నుంచి నెలకొల్పిన కోర్సులతో 2006 నుండి ఒకే కళాశాలగా ఉన్న విధానాన్ని అనేక కొత్త కోర్సులు, విభాగాలు ఏర్పాడిన తరువాత 2013 నుండి ఈ కళాశాలలు ప్రత్యేక వ్యవస్థలుగా ఏర్పాడ్డాయి. ఎన్.ఎస్.ఎస్, స్పోర్ట్స్, యోగా విభాగాలలో ఆర్ట్స్ విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తున్నారు. విద్యార్థులకు హాస్టల్, యూనియన్ బ్యాంక్, హాస్పటల్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. జెస్టోర్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాణ్యమైన గ్రంథాలను ఆన్ లైన్ ద్వారా పొందే సదుపాయం ఉంది. విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో అన్ని విభాగాలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. యూజీసీ కొన్ని సర్టిఫికెట్ల కోర్సులను ఈ ఏడాది నుండి అందిస్తుంది.



**ఆచార్య కొట్టి శ్రీరమేష్, ప్రిన్సిపాల్**
**ఆంగ్లశాఖ ఆచార్యులు**

హార్వర్డ్ యూనివర్సిటీలో ఫుల్ బ్రైట్ స్కాలర్ గా పరిశోధనలు చేసిన డా.కొట్టి శ్రీరమేష్ గారు ప్రస్తుతం ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్నారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఆచార్య కె.ఎస్.రమేష్ గారు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో బ్యాచులర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ఫిల్మ్ స్టడీస్, జర్నలిజం, చరిత్ర కోర్సులను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని, పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలియజేసారు.

### ఎం.ఏ. పొలికల్ సైన్స్

ప్రారంభం : 2015
సీట్లు : 30
ఆచార్యులు సంఖ్య : 4
జాతీయ, అతిథి ఉపన్యాసల సంఖ్య : 10
ప్రత్యేకతలు : లైబ్రరీ

### ఎం.ఏ. ఇంగ్లీష్



ప్రారంభం : 2006
సీట్లు : 30
ఆచార్యులు సంఖ్య : 4
నెట్/సెట్ అర్హత సాధించిన వారు : 20
పిహెచ్.డి. పరిశోధన : పూర్తి చేసిన వారు: 3
చేస్తున్నవారి సంఖ్య:7
జాతీయ, అంతర్జాతీయ సదస్సుల సంఖ్య : 10
ప్రత్యేకతలు : లాంగ్వేజ్ ల్యాబ్, లైబ్రరీ
అలుమ్ని : ద్యుతి 2018

### ఎం.ఏ. ఎకనామిక్స్

ప్రారంభం : 2010
సీట్లు : 30
ఆచార్యులు సంఖ్య : 5
నెట్/సెట్ అర్హత సాధించిన వారు : 11
జాతీయ, అంతర్జాతీయ సదస్సుల సంఖ్య : 5
ప్రత్యేకతలు: ఆర్థిక వ్యవస్థలపై చర్చా వేదికలు

### ఎం.బీ.ఏ. 2006
### ఎం.బీ.ఏ. (టిహెచ్), ఎం.కామ్-2015

సీట్లు : 30/30/30
ఆచార్యులు సంఖ్య : 11
నెట్/సెట్ అర్హత సాధించిన వారు : 15
పిహెచ్.డి. పరిశోధన :పూర్తి చేసిన వారు: 6,
చేస్తున్నవారి సంఖ్య: 9
జాతీయ, అంతర్జాతీయ సదస్సుల సంఖ్య : 15
ప్రత్యేకతలు: లైబ్రరీ, ఇండస్ట్రీయల్ విజిట్స్, ఫెస్ట్స్

### ఎం.ఏ. సైకాలజీ

ప్రారంభం : 2010
సీట్లు : 30
ఆచార్యులు సంఖ్య : 4
నెట్/సెట్ అర్హత సాధించిన వారు : 4
పిహెచ్.డి. పరిశోధన :చేస్తున్నవారి సంఖ్య : 1
జాతీయ, అంతర్జాతీయ సదస్సుల సంఖ్య : 15
ప్రత్యేకతలు: సైకాలజీల్యాబ్, కౌన్సిలింగ్ సెంటర్
అలుమ్ని : స్పృహ 2016

### ఎం.ఏ. తెలుగు



ప్రారంభం : 2011
సీట్లు : 30
ఆచార్యులు సంఖ్య : 4
నెట్/సెట్ అర్హత సాధించిన వారు : 10
పిహెచ్.డి. పరిశోధన :చేస్తున్నవారి సంఖ్య: 17
జాతీయ, అంతర్జాతీయ సదస్సుల సంఖ్య : 27
కవి సమ్మేళనాలు/ అవధానాలు : 6
ప్రత్యేకతలు: డోనెటెడ్ లైబ్రరీ (3000పుస్తకాలు)

### ఎం.ఏ. సోషల్ వర్క్

ప్రారంభం : 2009
సీట్లు : 30
ఆచార్యులు సంఖ్య : 4
నెట్/సెట్ అర్హత సాధించిన వారు : 5
జాతీయ, అంతర్జాతీయ సదస్సుల సంఖ్య : 9
ప్రత్యేకతలు: క్షేత్రపర్యటన
అలుమ్ని : ఐ కెన్ డు

**(ఇవి 2020-2021 విద్యాసంత్సరం అక్టోబర్ నాటికి వివరాలు)**

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్:- nannayavani@aknu.edu.in